చేస్తుందని, చితంబరంగారు ఖర్చు భరించి జట్లయ్యానొక ఇంటివానిగా చేయడానికి నిశ్చయించుకున్నారు. సంబంధాలకై బాగా ప్రయత్నించసాగారు. ఏ సంబంధం కుదరలేదు. కుదరబోయే కొన్ని సంబంధాలను జట్లయ్య కులస్థులు పరాయివాడు పెళ్లి చేయిస్తున్నాడుకదా నన్న ఉక్రోషంతో వాటిని చెడగొట్టారు. జట్లయ్య చాలా బాధ పడ్డాడు. జట్లయ్యకు వారి కులస్థుల ప్రవర్తన అర్థం అయేదికాదు. వాళ్లుచేసే అభియోగాలకు, కల్పించే అవరోధాలకు అర్థమేమీ కన్పించేదికాదు. తను ఆలోచించుకొనేవాడు ఏ కారణంచేత వారలా ప్రవర్తిస్తున్నారో అని. చితంబరంగారు బాగా సంపాదించారని తనకు పెళ్లి చేయాలా? తనను బాగా ఆదరించలేదని వాళ్ల అభియోగం. కాని వాళ్లకేం తెలుసు తననెలా ఆదుకొనేవారో! చితంబరంగారివద్ద జట్లయ్యకు అత్యంత చనవు "ఏవండోయ్ బావగారూ" అని సంబోధించేవా డాయన్ను. చితంబరంగారి భార్య చిన్నమ్మడును అప్పా అని పిలిచేవాడు. తమ కులాలను, ఆర్థిక వ్యత్యాసాలను మరచిపోయి, వారి కుటుంబంలోని వ్యక్తిగా మెలిగాడతను. అటువంటి చితంబరంగారిని వారుచేసే విమర్శలు ఎంత బాధ పెడుతున్నాయో అని కుమిలిపోయేవాడు. లోకం మాటకు జడిసో లేకపోతే తన నొక ఇంటివాణ్ని చేదామనో పెళ్లిచేయ సంకల్పిస్తే మరి వీళ్లెందుకు సంబంధాలు చెడగొడుతున్నట్టు? వారి సహాయం కోరకుండా ఓ ఇంటి వాణ్నవుతుంటే వాళ్ల కెందుకా పగ. అతనికి ఆలోచించగా ఆలోచించగా చితంబరంగారు పెద్దవాడవడంచూసి ఓర్వలేని తనమని నిర్ధారణ చేసుకున్నాడు.

అత్యంత ప్రశమీద రెడ్డిపల్లి అగ్రహారంలో ఓ సంబంధం కుదిరింది. వధువుకు పాతికేళ్లపైచిలుకు. శీలం అంత మంచిదికాదు. సంఘంలోని తమ కుల పెద్దలు తీసుకొచ్చిన వివరాలవి. చితంబరంగారు జట్లయ్యను అడిగారు.


"ఏంవోయ్! జట్లయ్యా వాళ్ల ఇంటికి రెండొందలిస్తే సంబంధం ఖాయపరుస్తారట. కాని ఆ అమ్మాయి అంత మంచిదికాదుట. నీ ఉద్దేశ్యమేమిటి?"

జట్లయ్య ఈ వివరాలనే చితంబరంగారి భార్య చిన్నమ్మడు ద్వారా విన్నాడు. శీలంలేని సంఘ పెద్దలు ఒకర్ని శీలంలేదని విమర్శించడం హాస్యాస్పదంగా తోచిం దతనికి చెడిన ఆడదాన్ని, సంస్కారం సభ్యతలేని స్త్రీని గౌరవింపగల, క్షమింపగల జట్లయ్య తన సమ్మతిని తెలియజేసాడు. వివాహం జరిగిపోయింది.

బంగారమ్మ కాపరానికి వచ్చింది. —ఆమె కాపరానికి వచ్చినది లగాయితు ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఆమె కాపరానికి ఎసరు పెట్టడానికి సాయశక్తులా ప్రయత్నించసాగారు. పెళ్లి జరిపించిన తర్వాత చితంబరంగారిని ఎలా విమర్శించాలో తెలియని సంఘ పెద్దలు, జట్లయ్య కాపురంపై కన్ను వేసారు. జట్లయ్య భార్యకు శీలం లేదన్న ఆ చిన్న మచ్చను రక రకాల కుంచెలతో చెరగని రంగులతో పెద్దదిచేయ నారంభించారు. గతం మరచి గృహిణిగా గుట్టుగా సంసారం చేసుకోవలసిన బంగారమ్మకు మరదితో పిచ సంబంధాన్ని అంట గట్టారు. తత్ఫలితంగా జట్లయ్యలానే అమాయకుడైన అతని తమ్ముడు పాటిమీద కళ్లంలోనే పడుకునేవాడు. జట్లయ్యను బాధపెట్టి చితంబరంగారిని సాధిద్దామని సంకల్పించుకొన్న సంఘంలోని కొంతమంది పెద్దలు బంగారమ్మను వ్యభిచారిణని ముద్రవేసి, మరచిపోతున్న గత జీవితాన్ని మరువనీకుండాచేసి, ఆ గర్హ్య జీవితాన్ని ప్రోత్సహించారు.

వ్యక్తుల జీవితాలపై సంఘ ప్రభావం ఎంతైనా ఉంటుంది. ఓ వ్యక్తి మంచిగా బ్రతకాలనుకున్నా సంఘానికతనంటే కిట్టనప్పుడు, చెడ్డవాడని

30 వ పేజీ చూడండి




[illegible]
అతని జీవితం పరి. జట్లయ్యకు తెలుసు తన భార్య గురించి. పై వాళ్ళ చేసే విమర్శలు విన్నాడతను. కాని లక్ష్య పెట్టలేదు. ఏదో విధంగా సమాధాన పడి వూరుకుందామనుకున్నా, సర్దుకు పోదామను కున్నా వూరుకోనీయదు సంఘం. అంగబలం ఆర్థిక స్తోమతు గల వారు ఎంతటి నీచకార్యాలు చేస్తున్నా సంఘంవారి జోలికి పోదు. జట్లయ్యకు భగవత్సృష్టిలోని వైచిత్రి అర్థం కాలేదు. జట్లయ్యకు తెలుసు, తన భార్య తనతో తృప్తి పడటంలేదని తన భార్య లాంటి వారు ఇంకా సంఘంలో ఉన్నప్పటికీ, తన కుటుంబం, తన భార్య మాత్రమే ఎందుకు నోటకు వస్తున్నారో తన కర్థం కాదు. అలాంటి చెడ్డపేరును తను కంట గడుతున్నందుకు కోపం వచ్చినా, సంఘాన్ని ఎదిరించ గల శక్తి సామర్థ్యాలు తనకు లేవు. అందుకే ఎటు వంటి విమర్శలున్నా, తను బంగారమ్మతో కాపరం చేస్తున్నాడు. ఆమెకు కావలసినవన్నీ కొనిపెడు తున్నాడు అదొక అనిర్వచనీయమైన తృప్తి [illegible] అతనికి.

# వలపు తలపు

15వ పేజీ తరువాయి

అతనలా గత జీవితంలోని ఘట్టాలను నెమరు వేసుకుంటుండగానే, అతను భయపడ్డ మలుపు వెండిని దాటి పోవడం, తాతి చెరువు గట్టు చేరు కొనడం జరిగి పోయాయి. ఆ గట్టు చేరుకోగానే తన వూరంతా కన్పిస్తుంది. బాగా చీకటి పడి పోయింది. నక్షత్ర భూషితమైన ఆకాశం ఒంటరిగా ఆ గట్టు వెంబడి నడుస్తున్న జట్లయ్యను ఒడ లంతా కళ్ళు చేసుకొని చూస్తున్నట్లుంది. దూరాన్న మిణుకు మిణుకు మంటూ దీపాలు కన్పిస్తున్నాయి. వూరు సమీపిస్తున్న కొద్దీ అతనిలో ఏదో తెలి యని ఉత్సాహం పొంగుకొస్తుంది. తను కొన్న కోకను చూసి బంగారమ్మ ఏమంటుందో ? ఆ వలపు తలపు అతనికి సిగ్గును కలుగ జేసింది. చితంబరంగారి భార్య చిన్నమ్మడు, విధవ మరదలు పెదబుల్లి ఏమని హాస్యమాడుతారో ! సిగ్గు దొంత రలు కమ్ముకొచ్చాయి. ఆ మందస్మిత వదనంతోనే




చితంబరంగారి డాబా [illegible]
దాటి తిన్నగా తులసికోటకు దగ్గరగా నున్న అరుగున చేరడం జరిగాయి. అలవాటు ప్రకారం, చిన్న మ్మడు గాని, చితంబరం గారు గాని అతని పలకరించ లేదు. అంతా ఉదాసీనంగా ఉన్నారు. అతనిలోని ఉత్సాహం, ముఖంలోని నవ్వు మాయమయ్యాయి.

''ఏం అప్పా ! బావగోరు అలా ఉన్నారు ? ఒళ్ళు బాగు లేదేంటి ?''

''ఏం లేదురా ! నువ్వు ఈ రాత్రికి కూడిక్కడే తిని పడుకో !''

జట్లయ్యకది వింతగా తోచింది. తను విజయ నగరం సంత నుండి వచ్చినాడు చిన్నమ్మడు కూడే డైనా ఇస్తే అది ఇంటికి తీసుకు పోయి తినడం అలవాటు. అలాంటిది ఈనాడు ఇలా చిన్నమ్మడు అనడం అతనికి ఆశ్చర్యాన్ని కలుగ జేసింది. అప్రయ త్నంగా తను కొన్న బంగారాన్ని, తదితర సామాను అప్పగించాడు అలవాటు ప్రకారం. తనకు వాళ్ళ ప్రవర్తన, ఆ నిశ్శబ్దం భరించరానివిగా తోచాయి. చితంబరంగారు, చిన్నమ్మడు దేనికో బాధ పడుతున్నట్లుగా తోచింది. వాళ్ళను అడిగి ప్రయోజనం లేదు. తనకు ఏం జరిగిందో తెలియా లంటే చితంబరం గారి విధవ మరదలు పెదబుల్లే శరణ్యం. ఆ ప్రక్కనే చితంబరం గారికి కన్పించ కుండా ఓ మూల కూర్చొన్న ఆమెను సమీపించి అడిగాడు.

''అప్పా !.... ఏంటలా కూకున్నారు బావగోరు.. పెద్దప్పాను.. ?''

జట్లయ్య ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పకుండా

''ఒరే జట్లయ్యా! ఆ దెష్టది పోతేపోయింది.. ఇంకో దాన్ని కట్టుకుందువుగాని. దానికి ఉండి అనుభవించడానికి యోగం లేదు. పోగాలం దాపు రించి పోయింది... దరిద్రప్పది...'

జట్లయ్యకు అర్థమయింది చేతిలోని లక్క వచ్చని కోక అప్రయత్నంగా జారి పడిపోయింది. ఇంక పెదబుల్లేదో చెబుతున్నా వినకుండా.. ఆ డాబా మెట్లు దిగి వీధిలోకి వచ్చేసాడు.. అతన్ని ఆపడానికి చితంబరంగారు గాని, చిన్నమ్మడు గాని.. ఏం ప్రయత్నం చేయలేదు. జట్లయ్యకు గుర్తు కొచ్చింది... తను సంత నుండి వూరు చేరుకోగానే తన్ను గుర్తుపట్టిన వారు గుసగుసలు ఎందుకు ప్రారంభించారో ! అప్రయత్నంగా.... అతని భావాలు.... బైటకు రాలేక.... కన్నీరుగా మారి పోయాయి. ఇంటికి పోతున్నప్పుడు త్రోవలో అరుగు మీద వ్యాసపీఠం మీద భగవద్గీత నుంచి, హరికేన్ లాంతరు వెలుతురులో, గీతను చదువు కుంటున్న వెంకట నరసింహం పంతులుగారు కన్పిం చారు. ఆయన బిగ్గరగా చదువుతున్న, శ్లోకం వినిపిం చింది.

శ్లో: నహాం శరీరాణి లివప్పినమే కర్మ ఫలే స్పృహా॥
ఇతిమాంయో భిజానాతి కర్మభిర్న సబ ద్ధ్యతే॥

జట్లయ్యకు చదువురాదు. సంస్కృతం అసలే రాదు. అయినా ఆ శ్లోకం అతని కర్థమయి నట్లుంది... ఆ చీకటిలో ఇంటివైపు సాగి పోయాడు. ★